News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :61 | ఖమ్మం | శనివారం, ఏప్రిల్ 19, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న వార్నింగ్



- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా నోటిఫికేషన్లు ఇవ్వవద్దన్న తీన్మార్ మల్లన్న
- రిజర్వేషన్లు లేకుండా నోటిఫికేషన్లు ఇస్తే ముఖ్యమంత్రి కుర్చీని గుంజేస్తామని హెచ్చరిక
- వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం జపాన్ వెళ్లాలా అని నిలదీత
- రేవంత్ రెడ్డికి మోసం, కుట్ర, నయవంచన రంగాల్లో అనుభవం ఉందని వ్యాఖ్య
- చైనా వస్తువుకు ఎంత గ్యారెంటీ ఉంటుందో రేవంత్ రెడ్డి పాలనకు అంతే గ్యారంటీ అని ఎద్దేవా

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా నోటిఫికేషన్లు జారీ చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుర్చీని లాగేస్తామని శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని భావించామని, కానీ నోటిఫికేషన్ల ద్వారా బీసీలకు అన్యాయం చేస్తే ఆయన పదవీ కాలం ముగిసినట్లేనని అన్నారు. బీసీ చైతన్య సభలో ఆయన మాట్లాడుతూ, రూ. 8 లక్షల ఆదాయం ఉంటే పేదవాడు, రూ. 2 లక్షల ఆదాయం ఉంటే ధనవంతుడు అనే విధంగా చట్టాలు

వివరాలు 2లో..



# హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

- ఎన్‌టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడులు
- రూ.562 కోట్లతో రుద్రారంలో 'తోషిబా' కొత్త ఫ్యాక్టరీ
- ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వంతో ఒప్పందాలు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్‌లో పర్యటిస్తున్న తెలంగాణ రైజింగ్ బృందం రెండోరోజు శుక్రవారం భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ఒప్పందాలు చేసుకుంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్‌వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ.10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు త్రైపాక్షిక ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో జరిగిన ఒప్పందంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ ప్రతినిధులు శరద్ సంఘీ, అలోక్ బాజ్‌పాయ్, కెన్ కట్సుయామా, తడావోకి నిషిమురా పాల్గొన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా.. ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో పేరొందిన కంపెనీ. యాభై కంటే ఎక్కువ దేశాల్లో 1,93,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఒకటిగా ఈ కంపెనీ గుర్తింపు పొందింది.

వివరాలు 2లో..

## కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం... నలుగురు ఏపీ వాసుల దుర్మరణం!




కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నలుగురు ఏపీ వాసులు దుర్మరణం చెందారు. వంతెన గోడను వాహనం బలంగా ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.

వివరాలు 2లో..

## కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డుమ్మా కొట్టిన రాజాసింగ్!

- హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై కిషన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- హైదరాబాద్ లో ఏకైక బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ గైర్హాజరు
- కొంత కాలంగా కిషన్ రెడ్డికి, రాజాసింగ్ కు మధ్య విభేదాలు!



పరిస్థితులు చూస్తుంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి, ఎమ్మెల్యే రాజాసింగ్ కు మధ్య దూరం పెరుగు తున్నట్టే కనిపిస్తోంది. తాజాగా బీజేపీలో అసంతృప్తి మరో సారి బయటపడింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై జరిగిన సమావేశానికి రాజాసింగ్ డుమ్మా కొట్టారు.

వివరాలు 2లో..

## కాంగ్రెస్ పట్ల ఎలా ఉండాలో కేటీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదు

- హైదరాబాద్ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్న
- బీజేపీని ఓడించే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయని విమర్శ
- బీజేపీని విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదన్న కిషన్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీ పట్ల ఎలా వ్యవహరిం చాలనే దానిపై కేటీఆర్ సర్టిఫికెట్ బీజేపీకి అవసరం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటం సరికాదని అన్నారు. బేగంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికపై

వివరాలు 2లో..

## సోనియా, రాహుల్ కేసుపై రేవంత్ మౌనం ఎందుకు.?



నేషనల్ హెరాల్డ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులంతా దేశ వ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతుంటే రేవంత్ మాత్రం తన బాస్ లు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు కేటీఆర్. ఇది తానొక్కడికే వింతగా అనిపిస్తుందా? రేవంత్ కి ఇంకేమైనా ఆలోచనలు ఉన్నాయా అని కేటీఆర్ తన ఎక్స్ లో పోస్ట్ చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఏ1 సోనియా,ఏ2గా రాహుల్ గాంధీ పేర్లను చేర్చడంపై గత మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు నిరసనలు ఆందోళన చేస్తున్నారు.

వివరాలు 2లో..

## వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారు



- టీటీడీ గోశాలలో వయసు రీత్యా, అనారోగ్యంతో 44 ఆవులు చనిపోయాయన్న సత్యకుమార్
- దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయన్న మంత్రి
- లిక్కర్ స్కామ్ లో అందరి పేర్లు బయటకు వస్తాయని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ


- గ్రూప్-1 పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్
- నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించాయని ఆరోపణ
- పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో సందేహాలు ఉన్నాయని వెల్లడి

వివరాలు 2లో..



## ఇలాంటివి మరో 100 కేసులు పెట్టినా భయపడను


- టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయని తప్పుడు ప్రచారం చేశారంటూ భూమనపై కేసు
- విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానన్న భూమన
- ఏ తప్పు జరిగినా ప్రశ్నిస్తూనే ఉంటానని వ్యాఖ్య



టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు చనిపోయాయని అసత్య ప్రచారం చేశారంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. బీజేపీ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో భూమన మాట్లాడుతూ... ఒక్క కేసు కాదు,

వివరాలు 2లో..

## వ్యవసాయాన్ని పండగలా మార్చింది కాంగ్రెస్సే



హైదరాబాద్: వ్యవసాయం అంటే దండగ కాదు పండగలా మార్చింది కాంగ్రెసేనని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం (ఏప్రిల్ 18) రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ నలచేరు కచూర్ రావు, 23 మంది సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి దామోదర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. వ్యవసాయాన్ని పండగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాయికోడ్ ప్రాంతంలో లిఫ్టు ఏర్పాటుకు కృషి చేస్తున్నమని తెలిపారు. ఆందోల్ నియోజకవర్గంలో

వివరాలు 2లో..

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి



- గుంటూరులోని రియలెస్టేట్ వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించిన రఘురామ
- రతన్ టాటా గొప్ప మానవతావాది అని కొనియాడిన డిప్యూటీ స్పీకర్
- ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే మోదీకి లేఖ రాశానని వెల్లడి

వివరాలు 2లో..

దివంగత పారిశ్రామికవేత్త రతన్ టా టాను అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించాలని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కోరారు. గుంటూరులోని ఓ రియలెస్టేట్ సంస్థ

# హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

- మొదటి పేజి తరువాయి

పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తోంది. నెయిసా నిర్దిష్ట ఏఐ కంప్యూట్ సొల్యూషన్స్‌ను అందించటంపై దృష్టి సారిస్తోంది.

**కొత్త ఆవిష్కరణల కేంద్రంగా....**

హైదరాబాద్‌లో నిర్మించబోయే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్ 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తిమంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్‌ను నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను ఉపయోగిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ(ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది.

**పెట్టుబడులను ఆకర్షిస్తున్న సరళీకృత పారిశ్రామిక విధానాలు**

ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళీకృత పారిశ్రామిక విధానాలు.. పెట్టుబడులను భారీగా ఆకర్షించడంలో దోహదపడుతున్నాయని అన్నారు. "నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుంది. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో.. ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుంది. ఏడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో.. ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందం నిలిచింది. ఈ ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడింది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

**తోషిబా ప్రతినిధులతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**టీటీడీఐ మూడో ఫ్యాక్టరీ**

తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ తోషిబా ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా(టీటీడీఐ) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్(జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది. ఈ ప్రాజెక్ట్‌కు రూ.562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ.. ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యోలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, టీటీడీఐ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. తోషిబా చేసుకున్న ఒప్పందం పారిశ్రామిక రంగంలో మరిన్ని పెట్టుబడులకు కొత్త ఉత్సాహమిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు తమను ఆకట్టుకున్నాయని టీటీడీఐ ఛైర్మన్ హిరోషి ఫురుటా అన్నారు. కొత్త ఆవిష్కరణల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తోందని, ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

**మూసీ ప్రాజెక్ట్‌పై వీడియోల ప్రదర్శన**

ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో.. తెలంగాణ రాష్ట్ర అధికారిక బృందం రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీగా హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, దేశంలోనే అద్భుతంగా నిర్మించ తలపెట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌పై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది. ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్ టైల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో జపాన్ కంపెనీలకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను జయేశ్ రంజన్ వివరించారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జపాన్‌లో భారత రాయబారి సిబీ జార్జ్.. భారత్-జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాల గురించి మాట్లాడారు. జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జెట్రో) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ.. తెలంగాణతో సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ ప్రతినిధి బృందం.. జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైంది.

**సుమిదా రివర్ ఫ్రంట్ సందర్శన**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రైజింగ్ తెలంగాణ ప్రతినిధి బృందం శుక్రవారం జపాన్‌లోని టోక్యో వాటర్ ఫ్రంట్‌ను సందర్శించింది. టోక్యో మహానగరం మధ్య నుంచి పారే దీన్ని.. 'సుమిదా రివర్ ఫ్రంట్'గా అభివృద్ధి చేసిన తర్వాత పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. టోక్యో నగరం మధ్యన జల రవాణాకు అనుగుణంగా రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడం, సుమిదా నది పక్క నుంచి పొడవాటి ఫ్లైఓవర్, అవసరమైన చోట ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో పాటు.. ఇతర మౌలిక సదుపాయాలు టోక్యో నగర రూపురేఖలను మార్చిన తీరును( ఈ ప్రతినిధి బృందం పరిశీలించింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ రివర్ ఫ్రంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో ఈ అంశంపై స్పందించారు. "అందమైన, ఆహ్లాదమైన, స్వచ్ఛమైన జీవన ప్రమాణాలతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడంలో.. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుది కీలక పాత్ర. దాని కోసమే నా తాపత్రయం" అని పేర్కొన్నారు.

**ప్రపంచానికి అద్భుత భవిష్యత్‌ను నిర్మిద్దాం**

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను, నిపుణులను తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అందిస్తుందని జపాన్ వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. స్థిరమైన విధానాలు తోడ్పాటుగా ఉంటాయన్నారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జపాన్ పారిశ్రామికవేత్తలతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం ఆహ్వానం పలికారు. భారత్, జపాన్ కలిసికట్టుగా ముందుకు సాగుతూ, ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. "టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. మీ నుంచి నేను ఎంతో నేర్చుకున్నా. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి టోక్యో నుంచి ఎంతో స్ఫూర్తి పొందా" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**భారత్‌లో కొత్త రాష్ట్రం మాది. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణ మీకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతోంది. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ.. జపాన్‌లో ఉదయిస్తోంది.**

**పారిశ్రామికవేత్తలతో భేటీలో సీఎం**

# సోనియా, రాహుల్ కేసుపై రేవంత్ మౌనం ఎందుకు.?

- మొదటి పేజి తరువాయి

తెలంగాణలో కూడా టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతున్నారు. అయితే సీఎం రేవంత్ వారం రోజుల జపాన్ టూర్ లో ఉన్న విషయం తెలిసిందే..నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. గాంధీ కుటుంబంపై ఇది తొలి ఛార్జ్?షీట్.ఈ కేసులో ఏప్రిల్ 25న కోర్టు విచారణ చేపట్టనుంది.మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూూ%), 2002 లోని సెక్షన్ 44,45 ,సెక్షన్ 3 ,4, సెక్షన్ 70 కింద నేరానికి పాల్పడినందుకు ప్రాసిక్యూషన్ ఫిర్యాదును ఈడీ దాఖలు చేసింది.

**ఏంటీ నేషనల్? హెరాల్డ్? కేసు..?**

ఏజేఎల్, దాని యాజమాన్య కంపెనీ యంగ్ ఇండియన్? కంపెనీపై మనీ లాండరింగ్ కేసు ఇది. నేషనల్ హెరాల్డ్ కేసుగా ప్రచారంలో ఉంది.

నేషనల్ హెరాల్డ్ పత్రికకు పబ్లిషర్స్‌గా ఏజేఎల్ ఉండగా, యంగ్ ఇండియన్?లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి 38 శాతం చొప్పున మెజారిటీ షేర్లు ఉన్నాయి. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడిన రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో యంగ్ ఇండియన్?లో ఆర్థిక అవకతవకలు జరిగాయని ఈడీ ఆరోపిస్తున్నది.ఇప్పటికే ఈ కేసులో సోనియా,

రాహుల్ లకు సంబంధమున్న ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు జారీ చేసింది. రాహుల్, సోనియాగాంధీ మెజారిటీ వాటాదారులుగా ఉన్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ,యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు సంబంధించిన ఆర్థిక అవకతవకలపై ఈడీ కేసు నమోదు చేసింది. యంగ్ ఇండియన్, AJL ఆస్తులను కూడబెట్టేందుకు నేరపూరిత కుట్ర,నిధుల దుర్వినియోగం జరిగినట్లు ED ఆరోపించింది.

## కాంగ్రెస్ పట్ల ఎలా ఉండాలో కేటీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదు

- మొదటి పేజి తరువాయి

నిర్వహించిన బీజేపీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. తమ పార్టీని ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పనిచేస్తున్నాయని విమర్శించారు. బీజేపీని విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీ కనుసన్నుల్లో నడుస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్‌లో పోటీ చేసిన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు ఎందుకు వెనుకడుగు వేస్తోందని ప్రశ్నించారు. మూడు కుటుంబ పార్టీలు కలిసి బీజేపీని ఓడించాలని చూస్తున్నాయని మండిపడ్డారు.హైదరాబాద్ అంటే కేవలం హైటెక్ సిటీ మాత్రమే కాదని, అంబర్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి కూడా ఈ నగరంలో భాగమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉన్న ప్రాంతాలనే బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని ఆరోపించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తేనే నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న కృషి వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. గ్రూప్-1 పరీక్షలను రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించాయని ఆరోపించారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో అనేక సందేహాలు కలుగుతున్నాయని అన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టిక్కెట్ నెంబర్ల కేటాయింపుతో గందరగోళం నెలకొందని అన్నారు. మెయిన్స్‌కు 21,075 మంది హాజరు కాగా, ఫలితాలు ప్రకటించేసరికి 10 మంది అభ్యర్థులు పెరిగారని, ఈ సంఖ్య ఎలా పెరిగిందని ప్రశ్నించారు. బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేసినప్పటికీ అభ్యర్థుల హాజరు విషయంలో వ్యత్యాసం ఉందని అన్నారు.అందరు అభ్యర్థులు నిజంగా పరీక్షకు హాజరయ్యారా లేదా వారిని మధ్యలో చేర్చారా అని నిలదీశారు. మూల్యాంకనం పైనా సందేహాలు ఉన్నాయని కవిత ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రముఖ విశ్వవిద్యాలయాల అధ్యాపకులతో వాల్యుయేషన్ చేయిస్తామని టీజీపీఎస్సీ ప్రకటించినప్పటికీ, విశ్రాంత అధ్యాపకులతో చేయించారని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా 45 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించిన టీజీపీఎస్సీ, ఆ తర్వాత ఒక కేంద్రాన్ని పెంచిందని గుర్తు చేశారు. రెండు పరీక్ష కేంద్రాల్లో మెయిన్స్ పరీక్షలకు హాజరైన రెండు కోచింగ్ సెంటర్లకు చెందిన 71 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు అర్హత సాధించడం వెనుక ఏదో జరిగిందని అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆ రెండు పరీక్ష కేంద్రాల్లోని 71 మంది ఉద్యోగాలకు ఎంపికైనది నిజమేనని టీజీపీఎస్సీ కూడా అంగీకరించిందని వెల్లడించారు. అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో హైకోర్టు నియామక ప్రక్రియకు బ్రేక్ వేసిందని గుర్తు చేశారు.

## కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డుమ్మా కొట్టిన రాజాసింగ్!

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ లో బీజేపీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఈ సమావేశానికి గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. కొన్ని రోజులుగా కిషన్ రెడ్డికి, రాజాసింగ్ మధ్య విభేదాలు కొనసాగుతున్నట్టు పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. అన్ని కులాలు, వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ బీజేపీ అని... కానీ, పార్టీ రాష్ట్ర నాయకత్వం కేవలం ఒక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేలా రాజకీయాలు చేస్తోందని రాజాసింగ్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్ష హోదాలో ఉన్న కిషన్ రెడ్డి కొందరికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఇటీవల ఆయన వ్యాఖ్యానించారు. కొన్నేళ్లుగా పార్టీలో సీనియర్లు పేరుకుపోయారని... వారిని వెంటనే పార్టీ నుంచి పంపిస్తే తప్ప పరిస్థితిలో మార్పు రాదని ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం... నలుగురు ఏపీ వాసుల దుర్మరణం!

కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం జరి గింది. ఈ దుర్ఘటనలో నలు గురు ఏపీ వాసులు దుర్మర ణం చెందారు. వంతెన గోడను వాహనం బలంగా ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులందరూ హిందూపురానికి చెందినవారే. మృతులను నాగరాజు, నాగభూషణ్, సోమ, మురళిగా గుర్తించారు. వీరు హిందూపురం నుంచి కర్ణాటకలోని యాద్గిర్ జిల్లా షహర్‌పూర్ వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో డ్రైవర్ ఆనంద్ గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గబ్బూర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇలాంటివి మరో 100 కేసులు పెట్టినా భయపడను

- మొదటి పేజి తరువాయి

ఇలాంటివి మరో 100 కేసులు పెట్టుకున్నా తాను భయపడనని అన్నారు. వ్యక్తిగత దాడులు, వ్యక్తిత్వ హననాలు చేస్తే భయపడతాం అనుకుంటే అది మీ భ్రమ మాత్రమేనని చెప్పారు. మీ తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటానని... ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మీరు పెట్టే కేసుల వల్ల తాను ధర్మం వైపు నిలబడకపోవడం అనేది జరగదని భూమన అన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానని... ఏ తప్పు జరిగినా తాను నిలదీస్తూనే ఉంటానని చెప్పారు. తప్పుడు హామీలు ఇచ్చి మీరు అధికారంలోకి వచ్చారని... 10 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని అన్నారు. మీ పాలనలో జరిగే తప్పులను ప్రశ్నించకపోతే అది పాపం అవుతుందని వ్యాఖ్యానించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని మీరు చేస్తున్న రాజకీయాలను హిందువులు, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## వ్యవసాయాన్ని పండగలా మార్చింది కాంగ్రెస్సే

- మొదటి పేజి తరువాయి

విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి ఆత్మ కమిటీలు పనిచేస్తాయని పేర్కొన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్న ప్రదేశాలను రైతులు సందర్శించి.. ఆ పద్ధతులు ఇక్కడ అమలు చేయాలని సూచించారు.

## రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న వార్నింగ్

- మొదటి పేజి తరువాయి

రూపొందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి ఏ రకమైన రిజర్వేషన్లు అని ప్రశ్నించారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను పూర్తిగా నిర్మూలించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఈడబ్ల్యుఎస్ వ్యవస్థ మనుగడలో లేకుండా చూస్తామని అన్నారు. పెట్టుబడుల కోసం రేవంత్ రెడ్డి ఒక బృందంతో జపాన్‌కు వెళ్లారని గుర్తు చేశారు. జపాన్‌లో వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చారని విన్నామని, తెలంగాణలోని 2 కోట్ల మంది బీసీలు ఒక్కొక్కరు చాయ్ ఖర్చుల నిమిత్తం డబ్బులు ఇస్తే కోట్లాది రూపాయలు సమకూరేవని అన్నారు. పెట్టుబడుల కోసం అంత దూరం వెళ్లవలసిన అవసరం ఏముందని, బీసీలంతా కలిసి ఇచ్చేవారు కదా అని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డికి పరిపాలనాపరమైన జ్ఞానం లేకపోయినప్పటికీ, ముఖ్యమంత్రి పదవిలో ఉన్నందున ఆయనకు గౌరవం ఇస్తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డికి పరిపాలనా రంగంలో అనుభవం లేదని, మోసం, కుట్ర, నయవంచన వంటి విషయాల్లో మంచి అనుభవం ఉందని విమర్శించారు. చైనా వస్తువులకు ఎంత గ్యారెంటీ ఉంటుందో, ఆయన పరిపాలనకు అంత గ్యారంటీ ఉంటుందని ఎద్దేవా చేశారు.

## వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారు

వైసీపీ నేతలపై బీజేపీ నేత, ఏపీ మంత్రి సత్యకుమార్ మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. టీటీడీ గోశాల వంటి సున్నితమైన అంశాన్ని కూడా వైసీపీ నేతలు రాజకీయాల్లోకి లాగారంటూ ఆయన మండిపడ్డారు. గత మూడు నెలల కాలం లో 44 ఆవులు చనిపోయాయనేది నిజమేనని... వయసు రీత్యా,

అనారోగ్య కారణాలతో అవి మృతి చెందాయని చెప్పారు. వేల ఆవులు ఉన్న చోట ఇలాంటి మరణాలు సహజమేనని అన్నారు. గోశాలలో ఏం జరుగుతోందో చూపిస్తాం రమ్మంటే రాకుండా వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. మడకశిరలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. క్విడ్ ప్రోకోలో భాగంగా దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయని... అందుకే దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని సత్యకుమార్ అన్నారు. మదనపల్లిలో రికార్డుల దహనం కేసులో కూడా అన్ని విషయాలు బయటకు వస్తాయని చెప్పారు. తిరుమల కల్తీ నెయ్యి, వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ లో ఎవరెవరు ఉన్నారో అందరి పేర్లు బయటకు వస్తాయని అన్నారు. కోడికత్తి, బాబాయ్ గుండెపోటు విషయాల్లో వైసీపీ ఎలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేసిందో అందరికీ తెలుసని చెప్పారు.

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి

- మొదటి పేజి తరువాయి

నూతన వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని రఘురామ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని, గొప్ప మానవతావాది అని కొనియాడారు. విద్య, వైద్య రంగాల్లో రతన్ టాటా ఎనలేని సేవలను అందించారని రఘురామ అన్నారు. దేశానికి, దేశ ప్రజలకు ఆయన అందించిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని చెప్పారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని తాను నాలుగేళ్ల క్రితమే ప్రధాని మోదీకి లేఖ రాశానని తెలిపారు. ఆయనకు భారతరత్న ఇచ్చినా, ఇవ్వకపోయినా... ప్రతి భారతీయుడి గుండెలో ఆయన రత్నమేనని అన్నారు. ఏ రియలెస్టేట్ వెంచర్ లోనైనా దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహాన్ని పెట్టారని అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్



**ఏప్రిల్ 18 (సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్ర గొల్ల పోచమ్మ మరణించిన విషయం తెలుసుకొని దశదిన కర్మకు వారి కుటుంబానికి చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్ 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో.ఎర్ర గొల్ల మల్లేశం. ఎర్ర గొల్ల పెంటయ్య. బోయిని రాములు. ఎర్ర గొల్ల కనకరాజు. చాకలి నరసింహులు. ఎర్ర గొల్ల పద్మ ఎర్ర గొల్ల నరసింహులు. ఎర్ర గొల్ల కొమరయ్య. ఎర్ర గొల్ల నాగులు. ఎండి అప్సర్. ఎర్ర గొల్ల రాములు. బెదరమైన స్వామి. తిప్రమైన మహేష్. బి సాయి. మట్టం రమేష్. తదితరులు పాల్గొన్నారు?

## అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణయే కాంగ్రెస్ లక్ష్యం, కోఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్






**ఏప్రిల్ 18 ( సీ కే న్యూస్) చేగుంట** :మెదక్ జిల్లా: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిరక్షణ యే కాంగ్రెస్ లక్ష్యమని నార్సంగి మండల ఇంచార్జి జూకంటి రాజాగౌడ్,అన్నారు

జై బాబు జై భీమ్ జై సమ్బిదాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా నార్సింగ్ మండల్ భీమ్రావుపల్లిలో నార్సంగి మండల ఇంచార్జి జూకంటి రాజా గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం, ఈ కార్యక్రమం నిర్వహింస్తూ భీమ్రావు పల్లి గ్రామంలో వాడవాడ ఇంటింటికి తిరుగుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణకై అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వినోద్ గ్రామ అధ్యక్షులు కుమార్, రాములు ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి, మాజీ టెలికాంబోర్డు మెంబర్ రాజేష్, జిల్లా జిల్లా ఎస్సీ అధ్యక్షులు గోవర్ధన్ మైనారిటీ నాయకులునదీమ్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుర్మ లక్ష్మి మరియు గ్రామ యువత గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే ఆరాధన ఘనంగా పొలంపల్లిలో



**ఏప్రిల్ 18 (సి కె న్యూస్) చేగుంట:** చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు, గుడ్ ఫ్రైడే సందర్భంగా సీయోను మినిస్ట్రీ ప్రార్థన మందిరంలో ముందుగా పాటలతో, అరాదనలతో ఆలపించి యేసు క్రీస్తు యొక్క మరణాన్ని, ఉద్దేశిస్తూ పాస్టర్, శేఖర్ మాట్లాడుతూ, గుడ్ ఫ్రైడే అనేది యేసుక్రీస్తు మనవాళి యొక్క పాపాలను క్షమించడం కోసం,

తనప్రాణాన్న పనంగా పెట్టి సిలువ వేయబడ్డాడు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు, లోక పాపాల నుండి మనను విడిపించడానికి ఆయన సిలువ త్యాగం అయ్యాడు, ఆయన మరణిస్తూ యేసుక్రీస్తు, పలికిన 7, మాటలు, 1, మాట తండ్రి వీరేమి చేయుచున్నారో వీరేరుగరు గనుక వీరుని క్షమించమని చెప్పాను, 2, మాట నీవు నాతోకూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను, 3, మాట అమ్మ ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, 4, మాట ఏలి, ఏలి లామ సబక్తాని అని బిగ్గరగా కేకవేసేను, 5,మాట లేఖనము నెరవేరినట్లు నేను దప్పి గోనుచున్నాననేను, 6, మాట ఆ చీరక పుచ్చుకొని సమాప్తమైనదిని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను, 7, మాట తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాననెను,

ఏసుక్రీస్తు దేవుని కుమారుడు, అతను మానవుల పాప క్షమాపలను రక్షించడం కోసం భూమి పైకి వచ్చాడు, మానవుల పాపాలను క్షమించడం కోసమే ఏసుక్రీస్తు శిలువ వేయబడ్డాడు, మానవులకు విముక్తిని ఇస్తూనే యేసుక్రీస్తు మరణం ద్వార మన పాపలను క్షమించబడినట్లు దేవుని చిత్తాన్ని అనుసరించడానికి ప్రయత్నిస్తూ యేసుక్రీస్తు, ఒక ప్రేమ త్యాగం యేసుక్రీస్తు మరణం మానవుల పాపాలకు సూచన గుడ్ ఫ్రైడే, దేశమంతా, గొప్ప పండగగా స్ఫూర్తినిస్తుందిని, ఇది యేసుక్రీస్తు మరణం యొక్క సందేశం, ఆమెన్ ఆమెన్ ఆమెన్, ఈ కార్యక్రమంలో పోలంపల్లి సంఘ కాపరి, సంఘ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు,

# సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి.

- హిందూ ముస్లిం భాయి భాయి హమ్ తుమ్హారే సాత్ హై..
- తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య,
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 18,** వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించు కోవాలని కోరుతూ శుక్రవారం నమాజ్ అనంతరం భద్రాచలం నియోజకవర్గం లో ఉన్న మస్జిద్ కమిటీల సభ్యులు అందరూ కలిసి భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీను నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాష్ట్రంలో ఉన్నటువంటి ముస్లింలు ప్రజా స్వామ్యవాదులు, లౌకికవాదులు, రాజ్యాంగ వాదులు కుల మతాలకు అతీతంగా రాజ్యాంగ విరుద్ధమైనటువంటి బిల్లును ఎదురుకోవటానికి దీన్ని రద్దు చేసే వరకు కూడా పోరాటానికి సిద్ధపడటం జరుగుతుంది. వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించు కోవాలని, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర నాయకులు పట్టణ నాయకులు, వెంకటాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హుస్సేన్ గారు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్ , పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఆలీం, టిడిపి నాయకులు షేక్ అజీమ్, జామా మస్జిద్ సదర్ షఫీ, కౌసర్ మజీద్ సదర్ అబ్దుల్లా, మస్తాన్ వలి, అలీమ్ ఖాన్, మరియు బూర్గంపాడు మండలంలోని మస్జిద్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు ముస్లిం పెద్దలు, యువత,మహిళలు చేతికి నల్లబ్యాడ్జిలు ధరించి, ప్లకార్డులతో నిరసన ర్యాలీను నిర్వహించారు.

## నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి.

- మంజూరైన ప్రతి పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నాం.
- నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.
- రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 18,**

కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షింస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20 లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వ్వావనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక దృష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు హోంకుబాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంద్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో కదం తొక్కిన ముస్లిం సోదరులు ...!

- వక్ఫు చట్టం నూతన బిల్లుపై మండిపాటు.
- రద్దు చేయాలంటూ డిమాండ్.
- కేంద్ర వైఖరిపై నిరసన.
- భద్రాచలంలో భారీ ర్యాలీ
- నియోజకవర్గ వ్యాప్తంగా పాల్గొన్న ముస్లిం సోదరులు.
- న్యాయమైన డిమాండ్ కు పలువురు మద్దతు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 18,** ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వక్ఫు బోర్డ్ చట్టం బిల్లు సవరణ వ్యతిరేకిస్తూ అన్ని మసీద్ కమిటీల ఆధ్వర్యంలో భద్రాచలంలో ముస్లిం సోదరులు కదం తొక్కారు.

భద్రాచలం, దుమ్ముగూడెం, చెర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల నుంచి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు భద్రాచలం తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

ముస్లిం సోదరులు తలపెట్టిన ఈ ర్యాలీకి భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. సిపిఎం,టిఆర్ఎస్ నాయకులు కూడా తమ మద్దతు తెలిపారు.

కొత్త వక్ఫ్ చట్టం సవరణపై కేంద్రం వైఖరి నశించాలని, హిందూ,ముస్లిం, క్రిస్టియన్ల ఐక్యత వర్ధిల్లాలని, సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా ముస్లిం సోదరులు భద్రగిరి మారు మ్రోగేల ముక్తకంఠంతో నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...కేంద్రంలో మోడీ ప్రభుత్వం అంబేద్కర్ గారి రాజ్యాంగానికి కూడా తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముస్లింలు, క్రైస్తవులు,సిక్కులకు వ్యతిరేక చట్టాలు తీసుకురావటం జరుగుతోందని విమర్శించారు. అందులో భాగంగానే ఎన్నో ఏళ్లుగా ఉన్న ఒక చట్టాన్ని కూడా సవరించి ఈ దేశంలో వారికున్న తొమ్మిది లక్షల ఎకరాల భూములను లాక్కునే విధంగా పార్లమెంటులో బిల్లు పాస్ చేయడం జరిగిందని, ఇది ముస్లింల చట్టాన్ని హరించే విధంగా ఉందని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో అన్ని పార్టీలు కూడా ముస్లింలకు మద్దతు ఇస్తున్నాయని ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్లా షఫీ, అలీ పాషా, అజీమ్, జిందా, సుకూర్, మస్తాన్,అక్బర్, అలీమ్ ఖాన్, రహీం,జాకీర్, ఖాదర్ లతోపాటు దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం మండలాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత



**పులిపలుపుల రాములు గౌడ్ మరియు ,గ్రామ శాఖ సౌజన్యంతో.**

**సీకే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చలిచీమల శ్రవణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన పులిపలుపుల రాములు గౌడ్ వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అట్లాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి కింటల్ బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ జరిగే వెంకన్న గుండాల ఐలయ్య చలి చీమల లక్ష్మయ్య చలి చీమల రమేష్ యూత్ ఉపాధ్యక్షులు చెన్నారం మహేష్ బజరంగ్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది

## .నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 18.** కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు,డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి .

డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,మీడియాతో మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంట ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా, ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యం కూని కాకుండా ప్రజాస్వామ్యవాదులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలన్నారు.ం

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికం.

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి .**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 18.** మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంట ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా, ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యం కూని కాకుండా ప్రజాస్వామ్యవాదులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ప్రభుత్వ అధికారులు సహకరించాలి.

- **బూర్గంపాడు బిఆర్ఎస్ మండల నాయకులు...**
- **గాంధీనగర్ లో మూడో రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 18,**బూర్గంపాడు మండలం మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ నాయకులు భూపెల్లి నరసింహారావు, కే వి రమణ, మాట్లాడుతూ గాంధీనగర్ లో విగ్రహ ప్రతిష్టాపనకు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంబేద్కర్ యువజన సంఘానికి సంఘీభావం తెలియజేశారు.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ప్రభుత్వస్థలంలో విగ్రహ ప్రతిష్టాపన చేయకుండా అడ్డు తగలడం చట్టరీత్యా నేరమని దీనిని ప్రభుత్వ అధికారులు చూస్తూ నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం అత్యంత బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు . సారపాక గాంధీనగర్ లో ప్రభుత్వ స్థలంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన చేయకుండా ఉద్దేశపూర్వకంగా కొందరు ప్రైవేట్ వ్యక్తులు అడ్డుకొని అదే స్థలంలో అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ ల కొరకు నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తులకు ప్రభుత్వ అధికారులు సహకరించడం హేయమైన చర్య అంటూ తీవ్రంగా మండిపడ్డారు.

గాంధీనగర్ ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించే విషయంలో అనేకమార్లు బహుజన సంఘాలు, దళిత సంఘాలు స్థానిక మండల అధికారులకు మెమోరాండంలో అందిస్తూ, ఆ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగానైనా లేదా ప్రైవేట్ స్థలంగానైనా గుర్తించమని అనేకమార్లు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినను, ఇంతవరకు ఏ విధంగాను స్పందించకపోవడం లో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.

గాంధీనగర్ ప్రధాన కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించడానికి ఔత్సాహిక బహుజన నాయకులు ప్రయత్నిస్తుంటే కొందరు వ్యతిరేక శక్తులు వారిపై భౌతిక దాడులకు దిగుతున్నారని వారికి రక్షణ కల్పించమని పోలీసు అధికారుల చుట్టూ తిరగాల్సిన అగత్యం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరం ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ స్థలంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు అండదండగా నిలవాలని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం మాజీ జడ్పిటిసి టిఆర్ఎస్ నాయకులు భూపల్లి నరసింహారావు కేసు పాక రమణ అంబేద్కర్ కమిటీ, ప్రధాన కార్యదర్శి ఇస్రం శ్రీనివాసరావు, కోశాధికారి కొట్టే అనిల్ సహాయ కార్యదర్శి సూదిపాక ఈశ్వర్, ఇస్రం సుశీల, సూది పాక ఈశ్వరమ్మ, గాడిద స్వరూప, ప్రతిష్య, మేకల వరలక్ష్మి, అచ్చమ్మ తేలూరి వరలక్ష్మి, మేనక, వెంకటరమణ, వేల్పుల భారతి, ,తదితరులు పాల్గొన్నారు...

# సైబరు నేరాలపై అవగాహన సదస్సు.

**స్థానిక ఎస్ఐ యుగేందర్.**




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని,
సైబర్ నేరస్తుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్, ఈ కార్యక్రమంలో వలిగొండ పట్టణ గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలి.

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు బద్దం సంజీవరెడ్డి.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 18. .**



బద్దం సంజీవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంట ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా, ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యం కూని కాకుండా ప్రజాస్వామ్యవాదులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలన్నారు.

# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలి..

- **ఇల్లందు పోలీస్ వారి ఆధ్వర్యంలో**
- **రేపటి ఆరోగ్యవంతమైన సమాజానికై**
- **మాదక ద్రవ్యాలు, గంజాయి నిర్మూలన పై అవగాహన సదస్సు,**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 18,**ఇల్లందు పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఇల్లందు డిఎస్పి చంద్ర భాను ఆదేశానుసారం గోవింద్ సెంటర్ లో ఇల్లందు పట్టణ ఎస్ హెచ్ ఓ ఎస్సై సూర్యం ఎస్సై హసీనా సిబ్బంది ఆధ్వర్యంలో వాహనములు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇల్లందు డిఎస్పి చంద్ర భాను మాట్లాడుతూ హెల్మెట్ పైన అవగాహన కల్పించడం జరిగింది. హెల్మెట్లు పెట్టుకోకపోవడం వలన ఏదైనా ఆక్సిడెంట్ జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది. అందరూ వాహనదారులు హెల్మెట్ వాడాలని సూచించారు. అతివేగంగా నెగ్లెట్ గా నడపరాదు అదేవిధంగా లైసెన్స్ లేకుండా పత్రాలు లేకుండా వాహనదారులు ఉండరాదు అటువంటి వారి పైన ఫైనల్ విధించడం జరుగుతుంది సూచించారు మారకద్రవ్యాలు గాంజా గుట్కా లాంటి సేవించరాదని యువతకు సూచించారు.ద

# కేంద్ర ప్రభుత్వం సవరించిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలి..



- **మైనారిటీలు నిర్వహించిన ర్యాలీకి సిపిఎం సంపూర్ణ మద్దతు**
- **రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం..**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 18,**ముస్లిం మైనారిటీల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం సవరించిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని కోరుతూ భద్రాచలం నియోజకవర్గం లోని ముస్లిం మైనారిటీలు నిర్వహించిన ర్యాలీ లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మైనార్టీలు తమ న్యాయమైన హక్కు కోసం చేస్తున్న పోరాటానికి సిపిఎం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లిం మైనార్టీల మనోభావాలను దెబ్బతీస్తుందని రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానం ఉన్నదని మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు..

వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధమయినదని ఎందుకంటే ఈ చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 15 (మత ఆధారంగా వివక్ష నిషేధం), ఆర్టికల్ 21 (జీవించే హక్కు), ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ), ఆర్టికల్ 26 (మత సంస్థల నిర్వహణ హక్కు), ఆర్టికల్ 29 (సాంస్కృతిక హక్కులు), ఆర్టికల్ 30 (మైనారిటీ విద్యా సంస్థల నిర్వహణ హక్కులు), ఆర్టికల్ 30-%ూ% (ఆస్తి హక్కు) ఇలా మొత్తం 8 ఆర్టికల్స్ ను ఈ చట్టం ఉల్లంఘిస్తుందని అన్నారు...

గత చట్టంలో ఎవరైనా తన ఆస్తిని వక్ఫ్( మత ధార్మిక, సేవ కార్యక్రమాల కోసం దానం చేయడం) చేసే అవకాశం ఉండేదని. సవరించిన చట్టం ప్రకారం ఎవరైనా తన ఆస్తిని వక్ఫ్ చేయాలంటే ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించాలనే షరతు పెట్టారని, ముస్లిమేతరులు ఎవరైనా తమ ఆస్తిని దర్గాలకు, మసీదులకు తదితర మత ధార్మిక, సేవ కార్యక్రమాల కోసం దానం చేయాలంటే వారు ముందు ఇస్లాం మతంలోకి మారాలని, ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించాలని,ఆ తర్వాతనే తన ఆస్తిని వక్ఫ్ అంటే మత ధార్మిక సేవ కార్యక్రమాల కోసం దానం చేయాల్సి ఉంటుందని. అలాగే ముస్లింలు కూడా వక్ఫ్ చేయాలంటే ఐదు సంవత్సరాలుగా ఇస్లాంను ఆచరిస్తున్నట్లు నిరూపించుకోవాల్సి ఉంటుందని,. ఏ మత ధార్మిక, సేవ కార్యక్రమాలకు ఇచ్చే దానాలపై ఇలాంటి షరతులు లేవని. కేవలం ముస్లిం మత ధార్మిక, సేవ కార్యక్రమాల ఇచ్చే దానాలపై ఇలాంటి షరతులు విధించారని,. ఏ మత ధార్మిక, సేవా సంస్థల బోర్డులలో ఆయా మతాలు చెందని వారికి స్థానం లేదు, కానీ ముస్లింలకు చెందిన వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు సభ్యులుగా ఉండాలనే సవరణ చేయడం. ఈ రెండు సవరణలు పూర్తిగా రాజ్యాంగంలోని సమానత్వాన్ని కల్పించే ఆర్టికల్ 14 కి విరుద్ధం. అంతేకాదు మత వివక్షత పాటించడం. ఇది కూడా ఆర్టికల్ 15 కు వ్యతిరేకం అని విమర్శించారు.

మైనారిటీ సంస్కృతి, భాష, మతాన్ని విద్య ద్వారా పరిరక్షించడానికి ఒక రక్షణ కవచంగా పనిచేస్తుందని,

వక్ఫ్ సవరణ చట్టం - 2025 ద్వారా ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చడం ద్వారా ముస్లిమేతరులు జోక్యం చేసుకునే అవకాశం ఉంటుందని ఇది ఆర్టికల్ 30(1) ప్రకారం మైనారిటీలకు కల్పించిన హక్కులను నిరాకరించడం. అవుతుందని దుయ్యబట్టారు.

వక్ఫ్ ఆస్తులను దురాక్రమణ దారుల చెర నుండి విడిపించడానికి ఆయుధంగా ఉపయోగ పడుతున్న 1995 వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40 ని సవరణ చట్టం తొలగించింది. దీనిని రద్దు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం దురాక్రమణదారుల చేతుల్లోకి పోయిన వక్ఫ్ ఆస్తులను విడిపించడానికి అవకాశం లేకుండా చేసిందని అన్నారు..


వక్ఫ్ సర్వే కమిషనర్ విధానాన్ని రద్దు చేయడం. ఏదైనా భూమి సర్వే చేసి అది వక్ఫ్ ఆస్తా, కాదా అని నిర్ణయించే ఒక స్వతంత్ర వ్యవస్థగా వక్ఫ్ సర్వే కమిషనర్లు వ్యవహారించేవారని, ఇప్పుడు ఈ అధికారం రెవిన్యూ అధికారులకు అప్పగించడం ప్రభుత్వానికి వక్ఫ్ బోర్డుకు మధ్య ఆస్తుల వ్యవహారంలో తగాదా వస్తే ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహారించే అవకాశం ఉంటుందని,. రాజకీయ జోక్యం కూడా పెరుగుతుందని అన్నారు.

ఈ చట్ట సవరణ ద్వారా వక్ఫ్ ట్రిబ్యునల్, వక్ఫ్ బోర్డు అధికారాలు కుదించి నామమాత్రపు వ్యవస్థలుగా మిగిల్చడం జరిగిందన్నారు..

వక్ఫ్ సవరణ చట్టాన్ని పరిశీలించినప్పుడు కొత్తగా వక్ఫ్ చేయకుండా ఆటంకాలు కల్పించడం. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా మతాల మధ్య వివక్షతను చూపించడం, మత విద్వేషాలని పెంచడం, వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసిన వారికి అనుకూలంగా వ్యవహారించడం. భవిష్యత్తులో కబ్జాలు చేసే వాళ్ళకి అవకాశం కల్పించడం, వంటి నష్టదాయకమైన సవరణలు ఉన్నాయని అందుకే ఈ వక్ఫ్ చట్టాన్ని ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. ఈ ర్యాలీలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్ సంద్ర భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# మోడీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 18.**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి . మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంట ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా, ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యం కూని కాకుండా ప్రజాస్వామ్యవాదులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఇల్లందులో ముస్లింల నిరసన




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్ )**

**ఏప్రిల్ 18,** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణములో ఉన్న అన్ని మసీదుల్లో శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు అందరూ మానవహారముగా ఏర్పడి నల్ల బ్యాడ్జీలు ధరించి మసీదుల వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పట్టణంలో మానవహారం నిర్వహించారు .ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు ముస్లిం కమిటీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు శుక్రవారం నిర్వహించిన మానవహర కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ముస్లిం మత పెద్దలు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం యువకులు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# 6 గ్యారంటీలను అమలు చేయాలి......!

**సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు....**

**సిపిఐఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సమస్యల సర్వే.....**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 18,**భద్రాచలం ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించాలని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం సుభాష్ నగర్ కాలనీలో సిపిఐఎం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సర్వేను నిర్వహించారు ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ సుభాష్ నగర్ కాలనీని ముంపు నుండి కాపాడేందుకు కరకట్ట పనులు సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కేవలం ఫ్రీ బస్సు పథకం మాత్రమే ప్రారంభించి 6 గ్యారంటీని అమలు చేశాను అని చెప్పడం సరైనది కాదని ఎంతోమంది పేదలకు గ్యాస్ సబ్సిడీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు కావటం లేదని ఆరోపించారు. మహిళలకు 2500 ఇస్తామన్న గృహలక్ష్మి పథకం ఎప్పుడు అమలు చేస్తారు స్పష్టమైన తేదీని ప్రకటించాలని అదేవిధంగా ఆసరా పెన్షన్లు 4వేల రూపాయలకు వెంటనే పెంచాలని కోరారు. ప్రభుత్వ నూతనంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం కూడా ఆశించిన స్థాయిలో లేదని ఆ పథకాన్ని కూడా మరోసారి పునర్ సమీక్షించి నాణ్యమైన సన్న బియ్యాని పేదలకు అందించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుల భాగంగా పట్టణ వ్యాప్తంగా స్థానిక సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని పట్టణ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై త్వరలో ఆర్డీవో తాసిల్దార్ పంచాయతీ కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్ శాఖ సభ్యులు కే వసంత ధనలక్ష్మి ఉష మంజుల రమాదేవి దారుగా తదితరులు పాల్గొన్నారు



# కాంట్రాక్టర్ నాసిరకం పని వల్లే పిల్లర్ కూలింది

- **అధికారుల పర్యవేక్షణ లోపం**
- **మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 18,**ములకలపల్లి: సీతారామ ప్రాజెక్ట్ కాలువ పిల్లర్ కృంగి,కూలిపోవడానికి అధికారుల నిర్లక్ష్యం, సంబంధించిన కాంట్రాక్ట్, గుత్తేదారుల నాసిరకం పనికి నిదర్శనం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాలు కార్యదర్శి కోర్సా రామకృష్ణ అన్నారు.శుక్రవారం సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కాలువ లో కూలిన పిల్లర్ ను సందర్శించి కూలీల పిల్లర్ దగ్గర మాట్లాడుతూ.భవిష్యత్తు తరాలకు పటిష్టంగా ఉండవలసిన ప్రాజెక్ట్ అధికారులు నిర్లక్ష్యం ముందు చూపు లేకుండా నిర్మాణం చేపట్టడం వలన నేడు ఈ దుస్థితి వచ్చిందని నేలను సమగ్రంగా పరిశీలించి పరీక్ష చేసి దానికి అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటించి పిల్లర్ నిర్మించి ఉంటే కూలేదే కాదని,పిల్లర్ నిర్మాణంలో నేలను సమగ్రంగా పరిశీలించ లేదని పిల్లర్ నిర్మాణం కూడా నాసిరకంగా చేపట్టడం వల్లే పిల్లర్ కూలిపోవడానికి ప్రధాన కారణమని. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపం కాంట్రాక్టు,గుత్తేదారుల నాసిరకమైన పనుల నిర్లక్ష్యం అని ఏడాదికాకముందే కృంగి కూలిపోవడనికి ప్రధాన కారణమని మాట్లాడారు. కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడం కొరకు నాసిరకమైన మెటీరియల్ తో నిర్మించడం జరిగిందని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న కాలువ మరుమద్దులు చేపట్టాలని సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోని వేగంగా నిర్మాణం పూర్తి చేసి వచ్చే వాన కాలంలో రైతుల పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

# మోడీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది.

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 18.**

.మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంట ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా, ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యం కూని కాకుండా ప్రజాస్వామ్యవాదులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలన్నారు.?

# సులానగర్ ఆర్సీఎం చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్)ఏప్రిల్ 18,**టేకులపల్లి మండలం సులానగర్ ఆర్ సిఎం చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరిశుద్ధ సిలువ మార్గం 14 స్థలాలలో యేసు క్రీస్తు వేషధారణలతో కీర్తనలు ఆలపిస్తూ ఊరేగింపుగా ప్రదర్శనలు చేశారు. సులానగర్ గ్రామం మొత్తం ప్రదర్శన చేశారు. ఆర్ సిఎం చర్చ్ ఫాదర్ మార్నేని అర్లయ్య దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
ఈ సందర్భంగా ఫాదర్ మార్నేని అర్లయ్య వాక్యాన్ని బోధిస్తూ ప్రభువు చెప్పినట్టుగా మనకు మనం తగ్గించుకుంటామో వారి జీవితాలు బాగుపడతాయి. మానవాళి పాప పరిహారార్థమై ఏసుప్రభు సిలువ మీద మరణించారనీ ఏసుక్రీస్తు త్యాగాన్ని గుర్తు చేశారు. అనంతరం 4%ా% రోజులు ఉపవాసం ఉన్న సోదరులు సోదరీమణులు ఈ రోజు దీక్షను విరవింప చేశారు. ఈ కార్యక్రమంలో కొయగూడెం, ముత్యాలంపాడు, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, సులానగర్ గ్రామాల క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన వరిధాన్యం పెద్ద శివనూర్ లో విరిగిన చెట్లు



**ఏప్రిల్ 18 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ పెద్ద శివనూరులో, తడిసిన వరి ధాన్యం,మరియు వడియారం, మక్క రాజుపేట, గాలి దుమారానికి లేచిపోయినాయి ఇంటిపై కప్పు రేకులు.
చేగుంట మండలంలోని సాయంత్రం కురిసిన అకాల వర్షం వడగండ్ల ఈదురు గాలులకు, రేకుల షెడ్లు వరి చేను, చెట్లు విరిగి నెల కొరికాయి. వడియారం, పెద్ద శివనూర్, షేర్ పల్లి, సంకాపూర్, జప్తి శివానూర్ , మక్క రాజుపేట , గ్రామాల్లో వడగండ్ల వాన గాలి దుమారంతో రైతులు చాలా నష్టపోయారు. చేగుంట జాతీయ రహదారిపై రైతులు ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దయ్యాయి. ధాన్యం కొట్టుకపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట అమ్ముకునే సమయంలో అకాల వర్షంతో రైతు పండించు ధాన్యం తడిసి దాన్యం కొట్టకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.విరిగిన చెట్లులి
చేగుంట మండలం పెద్ద శివనూరులో, వడియారం, మక్క రాజుపేట, గాలి దుమారానికి లేచిపోయినాయి ఇంటిపై కప్పు రేకులు.
చేగుంట మండలంలోని సాయంత్రం కురిసిన అకాల వర్షం వడగండ్ల ఈదురు గాలులకు చేగుంట, వరి ధాన్యం, రేకుల షెడ్లు వరి చేను, చెట్లు విరిగి నెల కొరికాయి. వడియారం, పెద్ద శివనూర్, షేర్ పల్లి, సంకాపూర్, జప్తి శివానూర్ , మక్క రాజుపేట , గ్రామాల్లో వడగండ్ల వాన గాలి దుమారంతో రైతులు చాలా నష్టపోయారు. చేగుంట జాతీయ రహదారిపై రైతులు ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దయ్యాయి. ధాన్యం కొట్టుకపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట అమ్ముకునే సమయంలో అకాల వర్షంతో రైతు పండించు ధాన్యం తడిసి దాన్యం కొట్టకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

# సిఎస్ఐ పేతురు దేవాలయంలో గుడ్ ఫ్రైడే వేడుకలు .

- **పాస్టేట్ చైర్మన్ అనిల్ బాబు సెక్రటరీ రవి రత్నరాజు ఆధ్వర్యంలో వేడుకలు.**
- **గుడ్ ఫ్రైడే వేడుకలలో కుటుంబ సమేతంగా పాల్గొన్న భక్తులు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 18,**చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సీఎస్ఐ పేతురు దేవాలయంలో ఫాస్ట్ రేట్ చైర్మన్ అనిల్ బాబు సెక్రటరీ రవి రత్నరాజు ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవాళిని పాపాల నుండి విముక్తి చేయడానికి సిలువ మార్గాన్ని ఎంచుకొని తన రక్తాన్ని చిందించి పాపా దోషాలను ప్రక్షాళన చేశారు సర్వలోకానికి సర్వకాలికమైన శాంతి సందేశాన్ని తన త్యాగంతో యేసు చాటి చెప్పాడు 40 రోజుల ఉపవాసం ఉండి ప్రార్థనల లో గడపడం జరిగింది.. ఈ సందర్భంగా ఏడు మాటలు ధ్యానిస్తూ మధ్యాహ్నం మూడు గంటల సమయం వరకు యేసు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ప్రార్థనలో గడపడం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ అనిల్ బాబు మాట్లాడుత. యేసు తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లువేసిరి. ప్రజలు నిలువబడి చూచు చుండిరిబీ అధికారులునువీడు ఇతరులను రక్షించెనుబీ వీడు దేవుడేర్పరచుకొనిన క్రీస్తు అయిన యెడల తన్నుతానురక్షించుకొనునని అపహసించిరి. అంతట సైనికులు ఆయనయొద్దకు వచ్చి ఆయనకు చిరకనిచ్చి నీవు యూదుల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొనుమని ఆయనను అపహసించిరి. ఇతడు యూదుల రాజని పైవిలాసముకూడ ఆయనకు పైగా వ్రాయబడెను. వ్రేలాడవేయబడిన ఆ నేరస్థులలో ఒకడు ఆయనను దూషించుచునీవు క్రీస్తువు గదా? నిన్ను నీవు రక్షించు కొనుము, మమ్మునుకూడ రక్షించుమని చెప్పెను. అయితే రెండవవాడు వానిని గద్దించినీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా? మనకైతే యిది న్యాయమేబీ మనము చేసినవాటికి తగిన ఫలము పొందు చున్నాము గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి ఆయనను చూచి యేసూ, నీవు నీ రాజ్యము లోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను. ఆయనను చూచి యేసూ, నీవు నీ రాజ్యము లోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను. అందు కాయన వానితోనేడు నీవు నాతోకూడ పర దైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నా ననెను. అప్పుడు రమారమి మధ్యాహ్నమాయెను. అది మొదలుకొని మూడు గంటలవరకు ఆ దేశమంతటిమీద చీకటి కమ్మెనుబీ సూర్యుడు అదృశ్యుడాయెనుబీ గర్భా లయపు తెర నడిమికి చినిగెను. అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసితండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించు కొనుచున్నాననెను. ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను. శతాధిపతి జరిగినది చూచిఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండెనని చెప్పి దేవుని మహిమపరచెను. చూచుటకై కూడివచ్చిన ప్రజలందరు జరిగిన కార్యములు చూచి, రొమ్ము కొట్టు కొనుచు తిరిగి వెళ్లిరి. అతడు సజ్జనుడును నీతిమంతుడునై యుండి వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతింపక దేవుని రాజ్యముకొరకు కనిపెట్టు చుండినవాడు. అతడు పిలాతునొద్దకు వెళ్లి, యేసు దేహము (తనకిమ్మని) అడుగుకొని దానిని క్రిందికి దించి, సన్నపు నారబట్టతో చుట్టి, తొలిచిన రాతి సమాధిలో ఉంచెను. అందులో ఎవడును అంతకు మునుపెప్పుడును ఉంచబడలేదు.ఏడు మాటల ధ్యానం అనంతరం 33 గంటలు మ్రోగించడం అనంతరం ప్రార్థనతో ముగించిన అయ్యగారు . ఈ కార్యక్రమం లో కమిటీ నెంబర్లు శ్రీలమైత్రీ వారు సంగతులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

- **జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**
- **భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**
- **నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, ఏప్రిల్ -18**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఇంచార్జ్ కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.
హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.
భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు
హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు.
చెరువు మాధారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 160, కొత్త కొత్తూరు గ్రామానికి సంబంధించి 28 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.
రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకారం మండలంలోని సదాశివపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుండి రెవెన్యూ సదస్సు నిర్వహించి 46 కు పైగా దరఖాస్తులు స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి



- **అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత**
- **చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలవండి**
- **అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం**

**సికె న్యూస్ ప్రతినిధి** :మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధి ర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు- పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు డి ఆర్ డి ఓ,, పి డి పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో
ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు.
చెరువులు - పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, ఎనీదం, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు,- పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు సి ఈ రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ %వవ% రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# BRS రజతోత్సవ సభను సక్సెస్ చేయండి..

**తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పిలుపు..**

**హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్న మాజీ %మీరూ% డాక్టర్ బాణోత్ చంద్రావతి.**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఏప్రిల్ 18:**%దీ=ూ% రజతోత్సవ పండుగ ఈనెల 27 వ తేదీన వరంగల్లో ప్రతిష్టాత్మకంగా జరుగనున్న నేపథ్యంలో రజతోత్సవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ఆదేశించారు..శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు వివరించి, విడమరిచి తెలియపరచడం మన కర్తవ్యం అని, అదేవిధంగా రేవంత్ రెడ్డి సర్కారు పని తీరు పట్ల ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను గట్టిగా చెప్పడంలో ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త వరంగల్ లో జరిగే రజతోత్సవ సభ గులాబీ జెండా కవాతు తో మార్మోగాలని సూచించారు. తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ ఏర్పాటు చేసిన సమావేశంలో వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి పాల్గొన్నారు..

## ఏలూరులో మే 10, 11 తేదీల్లో శ్రీ శ్రీ కళా వేదిక" ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు "బ్రోచరును ఆవిష్కరించిన

బి.వి.సి. ఇంజనీరింగ్ కళాశాలల సెక్రటరీ బోణం సతీష్



**అమలాపురం. ఏప్రిల్ 18 సికె న్యూస్ ప్రతినిధి:**అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టీ .పార్థసారధి ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పర్యవేక్షణలో ఏలూరు లో మే 10 ,11 తేదీల్లో జరిగే" ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు" కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శ్రీ శ్రీ కళా వేదిక అధ్యక్షులు డాక్టర్ నల్లా నరసింహమూర్తి ఆధ్వర్యంలో బీ.వీ.సీ. ఇంజనీర్ కళాశాలల సెక్రటరీ బోణం సతీష్ ఆవిష్కరించారు. శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ సేవలను ఆయన కొనియాడారు.

## మిట్టల్ క్యాప్ట్ వు పోర్టుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి







**నక్కపల్లి ఏప్రిల్ 18 సికె న్యూస్ ప్రతినిధి**
అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం,డి ఎల్ పురం ప్రాంతంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు క్యాప్ట వు పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి ఈనెల మూడవ తేదీన రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ, ఈరోజు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాధం డి ఎల్ పురం ప్రాంతంలో పోర్ట్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని మొత్తం పరిశీలించారు, అనంతరం డి ఎల్ పురం మత్స్యకారులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా కె.లోకనాధం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గం ఏకపక్షంగా మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు డిఎల్ పురం ప్రాంతంలో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం పూర్తిగా చట్టవుల్లంగనే అవుతుంది ఈ ప్రాంతంలో మత్స్యకారుల యొక్క అభిప్రాయం, జీవనోపాధిని, మనోభావాలను దృష్టిలో పెట్టుకోకుండా ఈ రకంగా కార్పోరేట్ కంపెనీకి 2. 9 కిలోమీటర్లు సముద్ర తీరాన్ని అప్పగించి పోర్టు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నాం. బంగారయ్యపేట, డి.ఎల్.పురం, అమలాపురం, బోయపాడు, రాజయ్యపేట గ్రామాలలో ఉన్న వేలాది మంది మత్స్యకారులు మిట్టల్ క్యాప్టివ్ పోర్టు వల్ల మత్స్య వేట చేయడానికి అవకాశం లేక తీవ్రంగా నష్టపోతారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికే డెక్కన్, హెటిరో రసాయన మందులు కంపెనీల వలన ఆ మందులు కంపెనీలు విడుదల చేస్తున్న వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో కలిసి మత్స్య సంపద నశించిపోయి వేట సాగక ఈ గ్రామాల ప్రజలు వలసలు పోతుంటే ఇప్పుడు శాశ్వతంగా వాళ్లకు వేట లేకుండా చేసి సముద్ర తీరాన్ని దూరం చేసి జీవన ఉపాధిని దెబ్బతీయడం కోసం ప్రభుత్వం ఈ క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది అనేది బహిర్గతం. అభివృద్ధి, పరిశ్రమలు , పోర్టు లు పేరుతో పేదల భూములు ,సముద్ర తీరాన్ని కార్పొరేట్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం ధారాదత్తం చేస్తుందని ఈ విధంగా చేయడం వలన రాష్ట్ర ప్రయోజనాలకు ,దేశ రక్షణకు తీవ్రంగా విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే మత్స్యకారుల యొక్క జీవనోపాధిని వారి యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని డిఎల్ పురం ప్రాంతంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు పోర్ట్ ఏర్పాటు కొరకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరుతున్నాము మత్స్యకారుల జీవన ఉపాధి కొరకు డిఎల్ పురం, బోయపాడు ప్రాంతాలలో ఫిషింగ్ జెట్టీలు, ఫిష్ లాండింగ్ సెంటర్లో ఏర్పాటు చేయాలని, అర్హత కలిగినటువంటి మత్స్యకారులందరకు రెండు సంవత్సరాల మత్స్యకార భరోసా 40,000 వెంటనే చెల్లించాలని కూటమి ప్రభుత్వం తమ హామీని, నిజాయితీని నిరూపించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం రాజేష్ ,డిఎల్ పురం సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ , బొబ్బిలి,దేవుళ్ళు, చిరంజీవి, తాతాజీ ,బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు....





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో 16వ డివిజన్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఏప్రిల్ -18:**ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ,
మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
శుక్రవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి
నిధులు రూ.100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా
తీర్చిదిద్దాలని, క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థ కు ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు, రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని, అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాన్నారు. క్రమపద్దతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు.
మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు నీరు నిల్వ ఉండకూడదని, నగరం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా
ఉండాలని మంత్రి తెలిపారు.
పనులు నాణ్యతతో పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు వర్షాకాలం వచ్చే లోగానే పూర్తిచేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మంజూరు పనులు పూర్తిచేయాలని, కావాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని, నిధులు తెచ్చే బాధ్యత తనదని మంత్రి తెలిపారు.
కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల
రూపాయలను మంత్రులు మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి
కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, కాలపరిమితితో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
అనంతరం మంత్రి 39వ డివిజన్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం
ఆర్డీఓ నరసింహారావు,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు మేడారపు
వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, రాపర్తి శరత్,
ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శుభ శుక్రవారం - ప్రేమకు, త్యాగానికి, ఆశకు ప్రతీక: బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్

**సి కె న్యూస్ ప్రతినిధి:**రెండు వేల సంవత్సరాల క్రితం ఆకాశ మహిమను విడిచి, దివ్యతను త్యజించి, పరలోకంలోని దేవుని కుమారుడు యేసు క్రీస్తు, మనుష్య రూపం ధరించి పశువుల పాకలో ఈ భూమిపై జన్మించారు. ఆయన పుణ్య జీవితం మానవాళికి శాశ్వత మార్గదర్శకంగా నిలిచింది.
ముప్పై మూడున్నర సంవత్సరాల జీవితం లో, మొదటి 30 ఏళ్లను తల్లిదండ్రులుగా పరిగణించబడిన మరియమ్మ మరియు యోసేపుతో గౌరవభరితంగా గడిపారు. వారి పక్షాన సహాయసహకారాలు అందిస్తూ, నిరతం విధేయతతో ఒక కుమారుడు లేక కుమార్తె తన తల్లిదండ్రులను ఎలా ప్రేమించాలి, ఎలా గౌరవించాలి, ఎలా విధేయత కలిగి తల్లిదండ్రులను అన్ని విషయాల్లో ఘనపర్చాలో ప్రపంచ మానవాళికి ఆదర్శంగా మరియు మాదిరి చూపిస్తూ, ఎవరైతే యేసుక్రీస్తును అవమానించారో, ఎవరైతే మతపిచ్చితో సాటి మనిషిపై వివక్ష చూపిస్తూ, కేవలం ధనమే ధ్యేయంగా, అధికార దాహంతో కళ్ళు ముసుకపోయిన వారు తమ తప్పులను తెలుసుకునేల కఠినమైన మనుష్యుల మనసులో మార్పు వచ్చి సమాజంలో ప్రజలు శాంతియుత మార్గంలో జీవించేల మంచి కొరకు అద్భుతమైన ఆధ్యాత్మిక భోధలుచేస్తూ, చరిత్రలో తిరుగులేని దైవకుమారుడుగా లోక రక్షకుడుగా జీవించారు.
ఆయన అసలైన సేవా యాత్ర 30 సంవత్సరాలు వచ్చేవరకు మరియమ్మ, యోసేపులకు తోడుగా ఉంటూ, ప్రేమ ఆప్యాయతను పంచిపెట్టారు. కేవలం మూడున్నర సంవత్సరాల్లో, యేసుక్రీస్తు చేసిన ఆధ్యాత్మిక భోదలు ప్రపంచాన్ని ఆలోచింపచేసింది. అయన సేవలో భాగంగా అప్పట్లో కుష్ఠు వ్యాధిగ్రస్థులకు ప్రజలమధ్యలోగాని, సమాజంలోగాని స్థానంలేదు. కేవలం తృణికరించబడిన కుష్ఠు వ్యాధిగ్రస్తులను సమాజంలో తలెత్తుకొని ప్రజలమధ్యలో, సమాజంలో గౌరవంగా బ్రతుకు నిమిత్తమై వారిని కుష్ఠు శాపంనుండి రోగంనుండి విడిపించాడు.
పలురకాల రోగులను నయం చేశారు. వారిలో ఆత్మస్థైర్యం నింపారు. ప్రజలలో మంచి ఆదరణ పెరిగింది. పేదలను ఆదరించారు పేదల పక్షాన ఉంటూ వారికి మేలుచేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఆయనను అయన చేసిన మంచి భోదల్ని గుండెల్లో దాచుకున్నారు. అమాంతంగా క్రీస్తుపట్ల ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపిస్తూ ఆయనను అనుసరిస్తున్నారు. ఎం చేయాలో అర్థం కాక రాజకీయ నాయకుల్లో, మత నాయకుల్లో రైళ్లు పరుగేత్తడం ప్రారంభం అయింది.
నిరాశవంతులకు ఆశను నింపారు వారిలో ఆశలు చిగురించాయి. ప్రతి ఆటంకం ప్రజలను వారి జీవితాను విడిచిపెట్టడం మొదలైంది. నిత్యం మతపిచ్చితో బ్రతికే అలనాటి యూదులు యేసుక్రీస్తును అర్థం చేసుకోలేదు. తప్పుగా భావించారు తమకంటే ఎక్కువగా రోజురోజుకి ప్రజల్లో పెరిగిపోతున్న ఆదరణ వారిని కలవరపెట్టాయి.
దయ్యాల బంధనంలో ఉన్నవారిని విముక్తులను చేశారు, ప్రజలు ఆశ్చర్యపోవడం మొదలైంది. ఇంకా ఎక్కువగా యేసుక్రీస్తును అనుసరించడం మత నాయకులను విడిచిపెట్టడం యేసుక్రీస్తును అనుసరించడం మత నాయకులు తట్టుకోలేక పోయారు. ఎలాగైన యేసుక్రీస్తును అంతమోందించాలని భావించారు.
తగిన సమయం కొరకు ఎదురు చూస్తున్నారు. కాని పెద్దమొత్తంలో యేసుక్రీస్తును ప్రజలు అనుసరిస్తున్నారు కాబట్టి ప్రజలకు భయపడి వెనుకంజ వేశారు. అయిన వారిలో కసిపెరిగిపోయింది. కాని తగిన అవకాశం కొరకు ఎదురు చూస్తూ వచ్చారు. ప్రేమను బోధించారు ఇది మత నాయకులకు నచ్చడంలేదు. శాంతిని గురించి భోదిస్తున్నాడు ఇదంతా చూస్తుంటే యుదా మత నాయకులకు ఒళ్ళు మండిపోతుంది.
ఈయన గొప్పతనాన్ని చూసిన ప్రజలు ఆయనను మానవుడు కాదని, దేవుని దూత అని భావించారు. అయితే ఆయన స్పష్టంగా మతపెద్దల హైపోక్రసీని, అసత్యాన్ని ఎండగట్టారు. ఆయన ధైర్యంగా పాపాన్ని ఖండించారు, అబద్ధాలపై పోరాడారు. ఇది ఓర్చుకోలేని మతనాయకులు, తన శిష్యులలోనే ఉన్న యుదా ఇస్కరియోతును ప్రలోభ పెట్టి వెన్నుపోటు పొడిపించారు.
ఇంత గొప్ప సేవలు చేసిన యేసుక్రీస్తును ప్రజలు వ్యతిరేకించేలా పరిస్థితులు ఏర్పడ్డాయి.
అంతగా ప్రేమించిన ప్రజలే చివరిగా యేసుక్రీస్తును సిలువ వేయాలని కేకలు వేశారు. ఇదంతా గమనిస్తున్నా న్యాయధిపతి పిలాతు గారు ఆశ్చర్యపడ్డారు. ప్రజలు ఏకమై వినిపిస్తున్న వాదన తప్పు అందులో వాస్తవం లేదని పిలాతు గారికి తెలుసు కాని ప్రజల కేకలే గెలిచాయి.
చివరిగా ఈ నిర్దోసి రక్తం మా మీద మా పిల్లల మీద ఉండకుండునుగాక అని చేతులు కడుక్కొని మీరు ఇంతగా అడుగుతున్నారు కాబట్టి యేసుక్రీస్తును సిలువ మరణానికి అప్పగిస్తున్నానని తీర్పు ఇచ్చారు...
ఆయన వల్ల బాగుపడ్డవారే,
అయన వలన అన్నివిధాలుగా మేలు అనుభవించిన వారే తిన్నింటి వాసలు లెక్కించే వారిచే అవమానించబడ్డారు.



ద్రోహిని "సిలువ వేయండి!" అని అరవడం మొదపెట్టారు. మనిషి స్వార్థపు పతనాన్ని, ప్రేమను విస్మరించిన హృదయాలను ఎత్తిచూపింది.
ఈ సంఘటనలు కేవలం చరిత్ర కాదు, ఇవి ప్రతి మనిషికి ఒక మేలుకొలుపు...
నేటికీ ప్రేమను చూసి అసూయపడే ప్రపంచం ఉంది. నిజాయితీకి శత్రువులు ఉన్నారు. అయినప్పటికీ... సత్యం నిలబడుతుంది. ప్రేమ విజయాన్ని పొందుతుంది. యేసు క్రీస్తు మళ్లీ లేచాడు... ఆయన నిరంతరం జీవించుచున్నాడు.
పాముకు కొరలో, తేలుకు కొండేంలో, మనిషికి నిలువెల్ల విషమే... కాని క్రీస్తు ప్రేమను అర్థం చేసుకుంటే అట్టి వ్యక్తి మూలంగా వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సామజికంగా, ప్రశాంతమైన వాతావరణంలో కులమతాలకు అతీతంగా సాటి మనిషిని గౌరవిస్తూ, ప్రేమ, కరుణా, జాలీ, కనికరం కలిగి జీవించడంలో గొప్ప సంతోషం ఉందని బిషప్ డా పీటర్ నాయక్ లకావత్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.
వ్యాసం వ్రాసినవారు: బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్

# కోదాడ కుర్రాడికి టెక్సాస్ (అమెరికా) రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం...

**కోదాడ ఏప్రిల్ 18 సికె న్యూస్ ప్రతినిధి**
కోదాడ పట్టణ పరిధిలోని %ఖూ=% కాలని లో జలగం రంగారావు మనమడు జలగం వేదాన్ష్ (9%ష్ఠ ఎశ్రీ్ఖం౦౦%) అమెరికలో ఈ ఏప్రిల్ లో జరిగిన సైన్స్ ఒలంపియాడ్ పోటీల్లో స్కూల్ స్థాయి, కౌంటి స్థాయి, డివిజన్ స్థాయి దాటుకొని టెక్సాస్ రాష్ట్ స్తాయి పోటీలో పాల్గొని మొదటి 10 స్థానాల్లో నిలిచారు. 2024 మరియు 2025 రెండు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరుగైన ఫలితాలు సాధించటం తో తల్లితండ్రులు, స్కూల్ యాజమాన్యం వేదాన్ష్ ను అభినందించింది. హెలికాప్టర్ ను అనేక విడి బాగాలతో తాయారి, దానిని కొన్ని నిమిశాలపాటు ఆకాశం లో ప్రయాణించేలా చేయటం లో వేదాన్ష్ తన ప్రతిభను కనపర్చారు.
వేదాన్ష్ కొంతకాలం వెంకట్రామాపురం ప్రాధమిక పాఠశాలలో, హైద్రాబాద్ లోని ప్రయివేట్ స్కూల్ లో చదివాడు. వెంకట్రామాపురం స్కూల్ పరిస్తితి మీద అప్పటి విద్యాశాఖమంత్రి కడియం శ్రీహరి కి లేక రాసి ఆ స్కూల్ లో వసతుల కల్పనకు క్రుషి చేశాడు. గతం లో గ్రే మేటర్ అనె పరిక్షలో హైద్రాబాద్ టాపర్ గా నిలిచి తనకు వచ్చిన ప్రైజ్ మని 5000/- లని ఆర్మి వెల్ఫేర్ కు పంపించాడు. తన ఇంటిపక్కనే స్కూల్ బస్ ఆగే దగ్గర బహిరంగ మలమూత్ర విసర్జనకు వ్యతిరేకంగా 'గాంధిగిరీ తో ఫ్లెక్సి ఎర్పాటు చేసి గులాభి పూలని వారికి ఇచ్చి తమ నిరసన తెలపటంతో జి.ఎచ్.ఎం.సి వారు స్పందించి అక్కడ టాయిలెట్ ఎర్పాటు చేశారు.అమెరికాలో తను చదువుతున్న బడిలో ఉండే కాఫి విత్ ప్రిన్సిపాల్ కార్యక్రమం, మిని లైబ్రరి లు కోదాడ ప్రాంతం లో తన తండ్రి ద్వార ఎర్పాటు చేయించటం లో కీలక పాత్ర పోషించాడు. కోదాడ ప్రాంతం లోని వ్యవసాయం, గీత కార్మికుల, వడ్రంగి, కుమ్మరి, చేపలు పట్టడం లాంటి అనేక వ్రుత్తులను ప్రైమరి స్కూల్ దశలోనే అధ్యయనం చేశాడు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## తవ్వకాలకు ఇంకా సమయం ఉందట.. ప్రస్తుతం టన్నెల్ లో ఏం జరుగుతుందంటే?

శ్రీశైలం ఎడమ కాల్వ సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నేటికి సహాయక చర్యలు యాభై ఐదు రోజులకు చేరుకున్నాయి. సొరంగంలోపల నిన్నటి నుంచి తవ్వకాలు ప్రారంభమయినట్లు అక్కడ సహాయక పనులను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు తెపారు. సొరంగం లోపు బండరాళ్లు, బురదను, టీబీఎం మిషన్ శిధిలాలను తొలగించే ప్రక్రియలో కూడా వేగం అందుకుంది. ఎప్పటికప్పుడు సహాయక బృందాలతో సమీక్షలు జరుపుతూ చర్యలు తీసుకుంటున్నారు. మరో ఆరుగురి మృతదేహాలను వెలికి తీసేంత వరకూ సహాయక చర్యలు కొనసాగుతాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. కానీ అక్కడ పరిస్థితులు మాత్రం అంత అనుకూలంగా లేవు.

**సహాయక బృందాలు...**

ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వేతో పాటు అనేక బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయి. కేంద్రం నుంచి వచ్చి యాభై నాలుగు రోజు ల నుంచి ఇక్కడే ఉన్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా ఈ ఆపరేషన్ ను వీలయినంత మేరకు త్వరగా పూర్తి చేయాలన్న ఛాలెంజ్ ను తీసుకుని పనిచేస్తుంది. అన్ని రకాలుగా ప్రయత్నిస్తుంది. అత్యాధునిక పరికరాలను ఉపయోగించి టన్నెల్ లో పనులు చేపట్టారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారు బతికే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పటికే ప్రమాదం జరిగి యాభై ఐదు రోజులు అవుతుండటంతో బతికే ఛాన్సే లేదు. కనీసం మృతదేహాలు పాడయి పోకముందే వాటిని బంధువులకు అప్పగించాలన్న ఉద్దేశ్యంతో సహాయక బృందాలు పనిచేస్తున్నాయి.

**ఇంకా తవ్వాల్సి ఉంది....**

మరో యాభై మీటర్ల పొడవు, మూడు మీటర్ల ఎత్తులో సహాయక చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే కన్వేయర్ బెల్ట్ ను సిద్ధం చేయడంతో మట్టిని, బండరాళ్లను వేగంగా బయటకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే టీబీఎం మిషన్ శకలాలను కూడా జాగ్రత్తగా బయటకు తీసుక వస్తున్నరు. దీనికి లోకో ట్రైన్ ను ఉపయోగిస్తున్నారు. లోపల ఉన్న నీటిని తొలగించే ప్రక్రియ కూడా వేగంగా జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి పనుల పరోగతిపై అప్ డేట్ ఇస్తున్నామని, వారి నుంచి సలహాలు తీసుకోవడమే కాకుండా, నిపుణుల సూచనల మేరకు సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ తెలిపారు.

# టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా?... నిపుణులు ఏం చెబుతున్నారంటే...!



పది మందిలో ప్రత్యేకంగా కనిపించాలనే మనస్తత్వం ఉన్న వాళ్లు టాటూలు వేయించుకుంటారు. అయితే, టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా అనే అంశం చాన్నాళ్లుగా చర్చనీయాంశంగా ఉంది. టాటూలు వేసేందుకు ఉపయోగించే సూదులు అపరిశుభ్రంగా ఉండడం, ఒకరికి వాడిన సూదులు మరొకరికి వాడడం వంటి కారణాలతో హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి వైరస్ లు వ్యాపించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, నిపుణులు ఏం చెబుతున్నారో ఓసారి చూద్దాం.

**టాటూ వేయించుకునే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు**

శరీరంపై టాటూ వేయించుకోవాలనుకునే ప్రదేశంలో వారం ముందు నుంచి మాయిశ్చరైజర్ రాయడం ప్రారంభించాలి.
చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తగినంత నీరు త్రాగాలి.
టాటూ వేయించుకునే నాలుగు రోజుల ముందు వరకు ఆ ప్రాంతంలో వాక్సింగ్ లేదా ఎపిలేషన్ చేయకూడదు.
సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడుకోవాలి.
టాటూ వేయించుకునే 24 గంటల ముందు ఆల్కహాల్ లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించకూడదు.
అపాయింట్‌మెంట్‌కు ముందు బాగా తినాలి.

**టాటూ వేసిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు**

టాటూ వేసిన తర్వాత 10 రోజుల వరకు వ్యాయామం మరియు క్రీడలకు దూరంగా ఉండాలి. మూడు వారాల వరకు స్విమ్మింగ్, బీచ్‌లు, బాత్‌టబ్‌లు మరియు జాకుజీలను నివారించాలి. చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా ఉంచుకోవాలి. టాటూ ఆర్టిస్ట్ ఇచ్చిన సూచనలను పాటించాలి.

**టాటూలు సురక్షితమేనా?**

సరైన పద్ధతిలో, తగిన జాగ్రత్తలతో టాటూలు వేయించుకుంటే సురక్షితమే. టాటూ వేసే స్టూడియో పరిశుభ్రంగా ఉండాలి. రంగుల్లో కొన్ని రంగులు అలెర్జీ కారకాలను కలిగి ఉంటాయి. కాబట్టి రంగు టాటూ వేయించుకునే ముందు జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు టాటూ వేయించుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

**ఏ టాటూలు ఎక్కువగా నొప్పి కలిగిస్తాయి?**

వేళ్ళపై, అరచేతుల్లో, పాదాలపై, మోకాళ్ళపై, మోచేతులపై, వెన్నెముకపై మరియు నడుముపై వేసే టాటూలు ఎక్కువగా నొప్పిని కలిగిస్తాయి. ముంజేతులు మరియు పక్కటెముకలపై వేసే టాటూలు తక్కువ నొప్పిని కలిగిస్తాయి.

**టాటూలు వెలిసిపోకుండా ఎలా నివారించాలి?**

కాలక్రమేణా టాటూ సిరా విచ్ఛిన్నమవుతుంది. టాటూలు వాటి సంతృప్తతను మరియు స్పష్టతను కోల్పోతాయి. సూర్యరశ్మి, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, టాటూ వేసే ప్రదేశం మరియు పరిమాణం వంటి అంశాలు కూడా టాటూ వెలిసిపోవడానికి కారణమవుతాయి. టాటూ వేసిన తర్వాత సన్‌స్క్రీన్ రాసుకోవడం వల్ల రంగు మారకుండా కాపాడుకోవచ్చు. కీళ్ళు మరియు చర్మపు ముడతలు దగ్గర చిన్న టాటూలు వేయించుకోకపోవడం మంచిది.

**ప్రస్తుతం ఏ టాటూలు ఎక్కువగా ప్రాచుర్యంలో ఉన్నాయి?**

యువత సాధారణంగా సన్నని గీతలతో ఉండే పాతకాలపు టాటూలను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. సైబర్ సిగిల్స్ కూడా ప్రస్తుతం చాలా ప్రాచుర్యం పొందాయి. ప్రస్తుత ట్రెండ్ ఏమిటంటే టాటూలను ప్రదర్శన కోసం కాకుండా సొంత సంతృప్తి కోసం వేయించుకుంటున్నారు.

# పిల్లలు ఇలా ప్రవర్తిస్తుంటే... అర్థం ఏమిటో తెలుసా?

**ప్రతి ఇంట్లో పిల్లలు అల్లరి చేయడం సాధారణమే...**
**పిల్లల అల్లరిని నియంత్రించడానికి తల్లిదండ్రులు కోప్పడటమూ తెలిసిందే...**
**కొందరు తల్లిదండ్రుల తీరును బట్టి పిల్లలు ఎలా ప్రవర్తిస్తారనేది తేల్చి చెబుతున్న మానసిక నిపుణులు**



పిల్లలు అన్నాక అల్లరి చేయడం మామూలే. చాలా మంది తల్లిదండ్రులు పిల్లల అల్లరిని కట్టడి చేయడానికి ఏదో రకంగా ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరైతే మరీ తిట్టడం, కొట్టడం వరకు వెళుతుంటారు. అయితే, ఇలా తిట్టడం, కొట్టడం వల్ల పిల్లల ప్రవర్తనలో కొన్ని రకాల మార్పులు వస్తాయని పిల్లల మానసిక నిపుణులు చెబుతున్నారు. అత్యంత కఠినం (స్ట్రిక్ట్)గా వ్యవహరించే వారి పిల్లల్లో ప్రమాదకరమైన ప్రవర్తన అలవడుతుందని హెచ్చరిస్తున్నారు. పిల్లలపై తీవ్ర ఒత్తిడి, కఠినంగా వ్యవహరిండం వల్ల ఈ కింది లక్షణాలు ఏర్పడుతాయని సూచిస్తున్నారు.

**పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య**

పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తూ ఉంటే... పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య తలెత్తుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉద్వేగాలను నియంత్రణలో ఉంచుకోలేకపోతారని... ఉన్నట్టుండి కోపగించుకోవడం, గట్టిగా అరవడం వంటి లక్షణాలు పెరిగిపోతాయని స్పష్టం చేస్తున్నారు.

**అన్నీ దాచిపెట్టే అలవాటు**

తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తే... వారికి భయపడి అన్ని విషయాలను దాచిపెట్టే అలవాటు పెంచుకుంటారని నిపుణులు చెబుతున్నారు. మంచి అయినా, చెడు అయినా ఓపెన్ గా చెప్పడానికి ఇష్టపడని వ్యక్తులుగా మారతారని స్పష్టం చేస్తున్నారు.

**ఎదురుతిరిగే మనస్తత్వం**

పిల్లలపై తీవ్రంగా ఒత్తిడి పెడితే, రూల్స్ పెడుతూ ఉంటే... ఎదురుతిరగడం, ఎదురు ప్రశ్నించడం మొదలవుతుందని నిపుణులు తేల్చి చెబుతున్నారు. తమ జీవితంపై పెత్తనం ఏమిటనే స్థాయికి ఇది చేరవచ్చని హెచ్చరిస్తున్నారు.

**ఆత్మవిశ్వాసం లేమి...**

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం లోపిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల పిల్లలను తరచూ తిట్టడం, చెప్పినట్టు వినడం లేదని, ఆశించినట్టుగా చదవడం లేదని అతిగా ఒత్తిడి చేయడం మంచిది కాదని స్పష్టం చేస్తున్నారు.

**మానసికంగా ఆందోళన(యాంగ్జైటీ)కి లోనవడం...**

ఏవైనా చిన్న తప్పులు చేసినా తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించడం వల్ల పిల్లలు తీవ్ర మానసిక ఆందోళనకు (యాంగ్జైటీ)కి లోనవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది దీర్ఘకాలంలో ప్రమాదకరంగా పరిణమిస్తుందని పేర్కొంటున్నారు.

**ఎవరితోనూ కలవలేకపోవడం...**

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లలు ఎవరితోనూ కలవక, ఒంటరితనాన్ని ఇష్టపడేవారిగా ద తయారవుతారని నిపుణులు చెబుతున్నారు. స్నేహితులనూ దూరం చేసుకుంటారని, భవిష్యత్తులో ఇంట్రావర్టులుగా మారతారని హెచ్చరిస్తున్నారు.


**ప్రోత్సాహం లేక వెనుకబడిపోవడం**

తరచూ ఇది చేయలేదు, అది చేయలేదు, సరిగా చదవడం లేదంటూ తీవ్రంగా ఒత్తిడి చేసే తల్లిదండ్రుల వల్ల పిల్లల్లో మోటివేషన్ లేకుండా పోతుందని నిపుణులు చెబుతున్నారు. పిల్లలకు ప్రోత్సాహం కరవై దేనిపైనా దృష్టిపెట్టక వెనుకబడిపోతుంటారని హెచ్చరిస్తున్నారు.



అనిఖా సురేంద్రన్ గ్రేస్ మరియు గాంభీర్యంతో వర్ధమాన తార

# అఖిల్ కోసం ఈ టైటిల్ సరైనదేనా?



ఏదైనా సినిమాకి టైటిల్ అత్యంత కీలకమైనది. టైటిల్ సగం జనాల్ని థియేటర్లకు లాగుతుంది. అది ఒక్కటీ కనెక్టయితే సగం సక్సెసైనట్టే. కానీ కొన్నిసార్లు టైటిల్ అనుకున్న విధంగా కుదరకపోతే దర్శకనిర్మాతలు మల్లగుల్లాలు పడాల్సి ఉంటుంది. అఖిల్ తదుపరి సినిమా టైటిల్ విషయంలో అలాంటి చిక్కులేవీ లేవు. దర్శకనిర్మాతలు చాలా పకడ్బందీగా ఎంపిక చేసారని తెలుస్తోంది.

అక్కినేని అఖిల్ నటిస్తున్న తదుపరి చిత్రానికి - లెనిన్- అనే టైటిల్ వినిపిస్తోంది. అయితే దీనిని చిత్రబృందం ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. అంతేకాదు.. అఖిల్ సినిమాలో టైటిల్ సాంగ్ ని కూడా చిత్రబృందం తెరకెక్కించనుందని తెలుస్తోంది. ఈ పాట చిత్రీకరణ కోసం హైదరాబాద్ లో సెట్స్ కూడా వేస్తున్నారు. అంటే ఇప్పటికే టైటిల్ ఫిక్సయి ఉంది. దానిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది. అఖిల్ ఈ పాటలో సరికొత్త మాస్ స్టెప్పులతో అదరగొడతాడని, మునుపెన్నడూ చూడని కొత్త యాంగిల్ అతడిలో కనిపిస్తుందని చెబుతున్నారు. అక్కినేని అఖిల్ నటించిన సినిమాల టైటిల్స్ ని పరిశీలిస్తే... అఖిల్, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ .. ఇవన్నీ క్లాసీ టైటిల్స్. తదుపరి - లెనిన్ - ని నిర్మాతలు అధికారికంగా ఫిక్సయితే ఇది కూడా ఇదే జాబితాలో చేరే అవకాశం ఉంది. నిజానికి లెనిన్ అనేది పవర్ ఫుల్ టైటిల్. చరిత్రలో - లెనిన్- అనే పేరుకు చాలా గొప్ప ప్రధాన్యత ఉంది. లెనిన్ అంటే కమ్యూనిజం, మార్క్సిజానికి సింబాలిక్. అందువల్ల ఈ టైటిల్ ఎంపిక ఆసక్తి రేకెత్తించేదే. కానీ అది కథకు లింకప్ అయి ఉండాలి.

ఈ చిత్రానికి మురళీ కిషోర్ అబ్బూరి (నందు) దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం యాక్షన్ షెడ్యూల్ శరవేగంగా పూర్తవుతోంది. అఖిల్ పై ఈ సీన్స్ తెరకెక్కిస్తున్నారని సమాచారం. అలాగే అఖిల్ పాత్ర గురించి అందిన లీకుల ప్రకారం.. అతడు చిత్తూరు యాసలో మాట్లాడతారని తెలిసింది. సీమ యాసతో పాటు, తిరుపతి లోకల్ కుర్రాడిలా అతడు మాట్లాడతాడట. శ్రీలీల ఇందులో కథానాయికగా నటించనుందని తెలుస్తోంది. ఎవరూ ఊహించని విధంగా దసరా బరిలో ఈ సినిమాని రిలీజ్ చేస్తారని కూడా టాక్ వినిపిస్తోంది.



సాక్షి మాలిక్ స్టైల్ మరియు గాంభీర్యం యొక్క పరిపూర్ణ సమ్మేళనం



# హిట్ 3 వర్సెస్ రెట్రో.. ఎవరికి ప్లస్

సమ్మర్ లో స్టార్ సినిమాల ఫైట్ కామనే. ఐతే ఈసారి మే 1న ఒక ఇంట్రెస్టింగ్ ఫైట్ జరగబోతుంది. ఆరోజు న్యాచురల్ స్టార్ నాని శైలేష్ కొలను కాంబినేషన్ లో వస్తున్న హిట్ 3 ఫ్యాన్స్ కి మంచి మాస్ ఫీస్ట్ అందించేందుకు రెడీ అవుతున్నాడు. హిట్ ఫ్రాంచైజీలో భాగంగా హిట్ 3 సినిమా వస్తుంది. అర్జున్ సర్కార్ గా నాని తన సత్తా చాటాలని చూస్తున్నాడు. హిట్ 3 లో కె.జి.ఎఫ్ భామ శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది. సినిమా నుంచి ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ అంతా కూడా అంచనాలు పెంచుతూ వచ్చింది.ఇక ఈ సినిమాకు పోటీగా కోలీవుడ్ స్టార్ సూర్య రెట్రో వస్తుంది. కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా కూడా నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తో వస్తుంది. సినిమాలో సూర్య లుక్స్ ఇంకా మాస్ ఎపిసోడ్స్ అన్నీ కూడా వింటేజ్ సూర్యని గుర్తు చేసేలా ఉంది. సూర్య కంప్లీట్ మాస్ సినిమాతో వచ్చి చాలా రోజులైంది. అందుకే రెట్రో తో ఫ్యాన్స్ కి ఫుల్ మాస్ ట్రీట్ ఇచ్చేలా వస్తున్నాడు. ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది.ఈ సినిమా నుంచి ఈమధ్య వచ్చిన ఒక సాంగ్ ట్రెండింగ్ లో ఉంది. నాని హిట్ 3 వర్సెస్ సూర్య రెట్రో ఈ సినిమాల మధ్య ఆసక్తికరమైన ఫైట్ జరుగుతుంది. సూర్య రెట్రోతో నాని హిట్ 3 తో కచ్చితంగా ఈ సినిమాల మధ్య ఈ పోటీ ఫ్యాన్స్ కి స్పెషల్ ట్రీట్ అందిస్తుందని చెప్పొచ్చు. వరుస హిట్లతో సూపర్ ఫాం లో ఉన్న నాని తప్పకుండా హిట్ 3 తో కూడా మరో సక్సెస్ అందుకునేలా ఉన్నాడు.

ఐతే సూర్య రెట్రోని కూడా తక్కువ అంచనా వేయడానికి లేదు. తప్పకుండా సూర్య రెట్రో నుంచి నానికి టఫ్ ఫైట్ తప్పేలా లేదు. అదీగాక సూర్య రెట్రో సినిమాను సితార బ్యానర్ తెలుగు హక్కులు సొంతం చేసుకుంది. సో సినిమాను ఇక్కడ భారీగానే రిలీజ్ చేసే ఛాన్స్ ఉంటుంది. నాని హిట్ 3 అతని సొంత నిర్మాణంలో వస్తున్న సినిమా కాబట్టి కచ్చితంగా సినిమా అంచనాలకు తగినట్టుగానే ఉంటుంది. ఐతే ఈ సినిమాలో కార్తి స్పెషల్ రోల్ చేస్తున్నాడని తెలుస్తుంది.ఐతే మరోపక్క సూపర్ స్టార్ రజినికాంత్ కూలీ కూడా మే 1న రిలీజ్ అనుకున్నారు. ఐతే ఆ సినిమా రిలీజ్ పై ఇంకా క్లారిటీ రాలేదు. ఒకవేళ రజినీ వస్తే మాత్రం ఈ ఫైట్ మరింత క్రేజీగా మారే అవకాశం ఉందని చెప్పొచ్చు.